మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం । 26 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8



ఓటరు తుది జాబితా సరిగా ఉండాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

Election Commission of India
Chief Electoral Officer
Telangana
Chief Electoral Officer

6 లో

అందాల మెట్‌పల్లి

- గ్రామ రూపురేఖలు మార్చిన పల్లె ప్రగతి
- ఊరంతా సిసి రోడ్లు... వందశాతం ఇంకుడు గుంతలు
- ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు
- హరితహారంతో పచ్చదనాన్ని అద్దుకున్న గ్రామం

చిన్నకోడూరు, సెప్టెంబర్, 25 , మనం న్యూస్‌: ఉమ్మడి పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామం. నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో మెట్‌పల్లి రూపురేఖలు మారిపోయాయి. గ్రామాభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సర్పంచ్, పాలకవర్గం ప్రజాప్రతినిధులు సక్రమంగా వాడడంతో గ్రామం అన్నింటిలో ముందుకు పోతుంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులను కల్పించుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు. మండల కేంద్రం నుండి 3 కి.మీల దూరంలో ఉన్న మెట్‌పల్లి గ్రామ ప్రవేశం నుండే రోడ్డుకు రెండు వైపులా నాటిన మొక్కలు అందరినీ ఆకర్షిస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. గ్రామ ముఖ ద్వారంలోకి అడుగు పెట్టగానే ఆకుపచ్చవర్ణాన్ని అద్దుకున్న రోడ్లను, పలు రకాల చెట్లను చూస్తూ ప్రజలు స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తున్నారు. గ్రామంలో ఏర్పాటు

మిగతా 2లో..

ఆకట్టుకుంటున్న పరిసరాలు

గ్రామ పరిసరాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వీధులను శుభ్రం చేస్తూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను సేకరించి డంప్‌యార్డుకు తరలిస్తున్నారు. ఇంకుడుగుంతల నిర్మాణం సఫలీకృతం కావడంతో మురుగునీరు కానరాకుండా గ్రామం అద్దంలా మెరుస్తుంది.

మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు: ఎంపిపి కూర మాణిక్యరెడ్డి

పల్లెలన్నీ పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలన్నదే మంత్రి హరీష్‌రావు తాపత్రయం. గ్రామాల అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తున్న మంత్రికి కృతజ్ఞతలు. పల్లె ప్రకృతితో పల్లెలన్నీ ఆహ్లాదంగా కనిపిస్తున్న తీరు నేడు మంత్రి కల సాకారం అవుతున్న వేళ మాటల్లో చెప్పలేనిది. మంత్రి ఆశయంలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉంది.

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా: సింగిరెడ్డి విజయ వినయ్‌రెడ్డి (సర్పంచ్)

గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం. గ్రామంలో సిసి రోడ్లు, ఇంకుడు గుంతలు, డంప్‌యార్డు, రెడ్డి సంఘం మొదలగు అభివృద్ధి పనులను చేసుకున్నాం. గ్రామస్తులు గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్నారు. పల్లెప్రగతి మా ఊరి రూపరేఖలను మార్చివేసింది. పల్లె అభివృద్ధిలో భాగస్వామ్యమైన గ్రామస్తులకు కృతజ్ఞతలు.

ఉత్తమ టూరిజంగా చంద్లాపూర్ గ్రామం

-రాష్ట్రం నుండి రెండు గ్రామాల ఎంపిక... అభినందించిన మంత్రి హరీష్‌రావు

6 లో

ఓటుకు నోటు కేసులో దొంగ రేవంత్‌రెడ్డి

-పిసిసి చీఫ్ అసత్య ప్రచారాలు చేస్తే అబద్ధాలు నిజాలు కావు

-వార్తల్లో వచ్చేందుకే బీజేపిపై అసత్య ప్రచారాలు

-అబద్ధాల పునాదులపై అధికారంలోకి రావాలని చూస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్

-దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు

2 లో

సమస్యలు విన్నవించడానికి

చక్కటి వేదిక ప్రజావాణి

ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ ప్రతినిధిః సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకొని పరిష్కరించుకోవడానికి ప్రజావాణి ఒక చక్కటి వేదిక అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలల నుండి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఒక గొప్ప కార్యక్రమమని, సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదిక అన్నారు. జిల్లా అధికారులు ప్రజలకు ఆలస్యం చే యకుండా వెంటవెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. నేటి ప్రజావాణిలో మొత్తంగా 73 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఓఏ అబ్దుల్ రెహమాన్‌తోపాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

అందాల మెట్‌పల్లి

మొదటి పేజీ తరువాయి..

చేసిన పల్లె ప్రకృతి వనం చిట్టడివిని తలపిస్తూ పల్లెకు సరికొత్త అందాన్ని తెచ్చిపెట్టింది. దానితోపాటు పండల మొక్కలు, గ్రీన్ నర్సరీ మొక్కలు నాటడంతో ఉదయం, సాయంత్ర సమయాలలో స్థానికులు పార్కులలో కాలక్షేపం చేస్తూ ఆనందాన్ని పొందుతున్నారు. ఊరంతా సిసి రోడ్లు, వందశాతం ఇంకుడుగుంతలు నిర్మించుకొని పరిశుభ్రత పాటిస్తున్నారు. రోడ్డు పక్కన, విలేజ్ పార్కులో నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తూ మొక్కలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. మిషన్ భగీరథలో భాగంగా ప్రతి ఇంటికి తాగునీరు అందుతుంది. కంపోస్ట్ యార్డు, గ్రేవ్‌యార్డు ఇతర నిర్మాణాలను గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పల్లె ప్రకృతి వనాలతో ఎక్కడ చూసినా గ్రామమంతా పచ్చదనాన్ని అలుముకుంది. రూ. 5 లక్షలతో కంపోస్ట్‌యార్డు, రూ. 20 లక్షల పై చిలుకుతో సిసి రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు మొత్తంగా ఇప్పటి వరకు రూ. 82.60 లక్షలను మంత్రి హరీష్‌రావు అందించగా గ్రామం అన్నింటా

అభివృద్ధి ముందుకు సాగుతుంది.

-పల్లె అభివృద్ధి అయింది

-బొస్సె ప్రభాకర్ (హరీషన్న జనవాణి అధ్యక్షుడు)

ప్రభుత్వ నిధులు ఖర్చు చేస్తూ పల్లె ప్రగతిలో భాగంగా పల్లెను అభివృద్ధి చేశారు. సిసి రోడ్లు, విలేజ్ పార్కు తదితర అభివృద్ధి పనుల ను పూర్తి చేశారు. మా గ్రామం అభివృద్ధికి సహకరించిన మంత్రిహరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఓటుకు నోటు కేసులో దొంగ రేవంత్‌రెడ్డి

దుబ్బాక, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ఓటుకు నోటు కేసులో పట్ట పగలు దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని స్వయానా సీఎం కేసీఆర్ అన్నారని, ప్రపంచంలోనే సంచలనం సృష్టించిన ఈ కేసు ట్రయల్ రన్ ఎందుకు జరపడం లేదని సీఎం కేసీఆర్ తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సిడబ్ల్యూసి సమావేశాలు జరిగినప్పటి నుండి బీజేపీపై పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన నిజాలు కావని, బీజేపికి బిఆర్‌ఎస్‌కు ఎక్కడ పోలిక, కలయిక ఉండదన్నారు. కొంతమంది ప్రతిపక్షాల నాయకులు అబద్ధాల పునాదుల మీద మాత్రమే ప్రతి రోజు ప్రాచుర్యం పొందాలని, కొన్ని దినపత్రికల్లో మొదటి పేజీల్లో వాళ్ల వార్తలు రావాలని బీజేపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్, మోడీ ఇద్దరు ఒకటేనని, బీజేపికి చెందిన ఎంపిలు ఢిల్లీలో లిక్కర్ స్కామ్ మూలాలు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నాయని చెప్పినంత మాత్రాన ఈడీలు, సిబిఐలు, బీజేపి జేబు సంస్థలని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023లో నమోదైన కేసు గురించి మాట్లాడుతుఆన్నరని, మరి 2016లో నమోదైన కేసులో దొరికిన దొంగను ఎందుకు విడిచిపెట్టారో, ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు కలిసి అధికారంలోకి రావాలని కుట్రలు చేస్తున్నాయని, పత్రికల్లో ప్రతి రోజు మొదటి పేజీల్లో రావడానికి బీజేపిపై బట్టకాల్చి మీదేసే ప్రయత్నం జరుగుతుందని, ఈ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఉన్న ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అవుతుందని రేవంత్ అంటున్నారని, ఈడి, సిబిఐలు మీ జేబు సంస్థలా, మీకు సమాచారం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో అప్రూవర్‌గా మారిన వ్యక్తుల్లో మీ చుట్టాలున్నారని, మీకేమైనా వారు చెప్పారా అన్న విషయం తేటతెల్లం కావాలన్నారు. గతంలో రేవంత్, కవిత కలిసి చేసిన వ్యాపారాల వాటాలు ఉంటే తెగతెంపులు చేసుకోవాలని అప్రూవర్‌గా మారిన మీ బంధువులు ఏమైనా చెప్పారా అని ప్రశ్నించారు. ఈడి, సిబిఐలు, బీజేపి జేబు సంస్థలైతే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమిళనాడుకు చెందిన కనిమొళి, మెజార్టీ రాదు కాబట్టి ఇప్పటి నుంచే మానసికంగా బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసే ప్రయత్నంలో భాగమేనని ఆరోపించారు. లిక్కర్ స్కామ్, సిబిఐ, ఈడిలపై ఊహాజనితమైన ప్రశ్నలు ఎందుకు ఉత్పన్నమవుతున్నాయో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం దుబ్బాకలో నెలకొల్పిన ఆయా వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్ చారి, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దూలం వెంకట్ గౌడ్, రఘోత్తంపల్లి సర్పంచ్ దేవిరెడ్డి, బీజేపి నాయకులు పుట్ట వంశీ, మచ్చ శ్రీనివాస్, సుంకోజి ప్రవీణ్, రమణారెడ్డి, నేహాల్ గౌడ్, పెద్ది నవీన్, రమేష్‌రెడ్డి, బెజ్జంకి, సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పట్టించుకోవడంలో మున్సిపల్ పాలకవర్గం విఫలం

సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్

సిద్దిపేట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట పట్టణంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ పట్టణాన్ని చెత్త పట్టణంగా మార్చారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని నడిబొడ్డున ఉన్న గద్దబొమ్మ పార్కు వద్ద రాత్రి సమయంలో విచ్చల విడిగా వాటర్‌బాటిళ్లు, చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారిందన్నారు. అధికారుల నిఘా విఫలమైందన్నారు. స్థానిక కౌన్సిల్ సభ్యులు గద్దబొమ్మ వద్ద ఉన్న టీ స్టాల్ వద్ద టీ తాగి వెళ్తున్నారు తప్ప గద్దబొమ్మ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు, సిబ్బందికి సూచించడం లేదన్నారు. స్వచ్ఛ సిద్దిపేట అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం

-మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

-దీక్షలో పాల్గొన్న నాలుగు మండలాల జర్నలిస్టులు

చేర్యాల, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి నేడు రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. చేర్యాల రెవెనూయ డివిజన్ సాధనకై జేఏసి ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 15వ రోజుకు చేరుకోగా ఈ దీక్షల్లో నాలుగు మండలాల జర్నలిస్టులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారికి పిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కడుదూరు మహేందర్‌రెడ్డి, ఉమ్మడి మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి కొండూరు సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాటాలు మరోసారి గుర్తు చేస్తూ ఈ ప్రాంతం ఉనికిని కాపాడుకోవడానికి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల ప్రజలు కూడా చేర్యాల ప్రాంత అస్థిత్వాన్ని కాపాడుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మంతెన చంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రాజు, మద్దూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బీర్కూరి ఎల్లయ్య, ఉప్పల అశోక్ రాజ్, గణేష్ తివారి, మైసంపల్లి నాగరాజు, మలిపెద్ది బాల్‌లింగం, రాళ్లబండి గురుమూర్తి, జితేందర్‌రెడ్డి, ఓరుగంటి శ్రీకాంత్‌రెడ్డి, తాడూరి లింగం, అత్తిన మధు, గదరాజు రాజు, జగ్గం అనిల్‌కుమార్, మల్లిగారి బిక్షపతి, కుడిక్యాల బాల్‌మోహన్, కొంక మహేష్, దువ్వల మల్లేష్, తాడెం వెంకట స్వామి, కర్రోల్ల నవజీవన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు భూంపల్లి విద్యార్థుల ఎంపిక

మిరుదొడ్డి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ఈ నెల 23న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అండర్ – 16 విభాగంలో అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూం పల్లి జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పిఈటి వెంకట్‌రెడ్డి తెలిపారు. భూంపల్లి జెడ్పిహెచ్ ఎస్‌లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి వెంకటేశ్వర్లు లాంగ్‌జంప్, 10వ తరగతి విద్యార్థి రమేష్ షాట్‌పుట్‌లో మంచి ప్రతిభ కనబరచడం జరిగిందన్నారు. అక్టోబర్‌లో కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొనడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కాంగ్రెస్ ఓబిసి సెల్ మండల అధ్యక్షులుగా గూడెల్లి శ్రీకాంత్ ముదిరాజ్

బెజ్జంకి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులుగా గూడెల్లి శ్రీకాంత్ ముదిరాజ్‌ను నియమిస్తూ సిద్దిపేట జిల్లా ఓబిసి అధ్యక్షులు సూర్యవర్మ నియామక పత్రాన్ని అందజేశారు. ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు గూడెల్లి శ్రీకాంత్ ముదిరాజ్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌కు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు సూర్యవర్మతోపాటు ఇందుకు సహకరించిన వారందరికీ యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు.

విద్యార్థుల సౌకర్యార్థం నీటిశుద్ధి యంత్రం బహుకరణ

ఉప సర్పంచ్ కనకరాజు

మిరుదొడ్డి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని తెలుపడంతో వెంటనే నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మల్లుపల్లి ఉప సర్పంచ్, బీజేపి నాయకులు కనకరాజు తెలిపారు. సోమవారం పాఠశాలలో నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని ఉపాధ్యాయులు తెలపడంతో వెంటనే స్పందించి విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చడం జరిగిందన్నారు. తాను చదువుకున్న పాఠశాలకు తనవంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతో నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్‌తోపాటు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకుల నియామకం

బెజ్జంకి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా బెజ్జంకి గ్రామానికి చెందిన ఈరుముల సుగుణను, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కనగండ్ల జ్యోతిలను నియమించారు. ఈ నియామక పత్రాన్ని సోమవారం రోజున మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా మహిళా లోకాన్ని ఐక్యం చేసి కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.



మహోన్నతుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

బీజేపి పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః జనసంఘ్ నేత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహోన్నత దేశభక్తుడని బీజేపి పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో బీజేపి శ్రేణులతో కలిసి దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థ నాయకులు, పేదల గురించి ఆలోచించే గొప్ప వ్యక్తి దీన్ దయాల్ అని ప్రతినిత్యం దేశం కోసం, ధర్మం కోసం, దేశాభివృద్ధి కోసం కృషి చేశాడన్నారు. అట్టడుగు వర్గాల వారికి సైతం ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో ఆయన పని చేశారన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సవివరంగా వివరించాలని బీజేపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉడుత మల్లేశం యాదవ్, విభీషణ్‌రెడ్డి, గోనె మార్కండేయులు, తొడుపునూరి వెంకటేశం, కృష్ణ యాదవ్‌రావు, భోగి శ్రీనివాస్, కిరణ్, కనకరాజు, ఎల్లం, రాజు, జనార్ధన్‌రెడ్డి, వేణు, ఇమ్రాన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రుద్రాక్ష మేళాను సద్వినియోగం చేసుకోవాలి

రుద్రాక్ష మేళాను ప్రారంభించిన జెడ్పి చైర్మన్ రోజాశర్మ

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః సిద్దిపేటలో మొట్టమొదటి సారిగా పవిత్రమైన రుద్రాక్ష మేళాను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి ఛైర్మన రోజాశర్మ అన్నారు. సిద్దిపేటలోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌పైన సుశీల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రుద్రాక్ష మేళాను జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేటలో మొట్టమొదటిసారిగా రుద్రాక్ష మేళాను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ జాతకాలపై, పేర్లపై రుద్రాక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వాటిని ధరించడం వల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చన్నారు. ఒరిజినల్‌గా అతి పవిత్రంగా ఉండే రుద్రాక్షల మేళ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజుల పాటు ఈ మేళా ఉంటుందని, అవసరమైన వారు వచ్చి తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వాహకులు జెడ్పి ఛైర్మన్‌ను సన్మానించి రుద్రాక్షల గురించి వివరించారు.

రాంసేన యూత్ ఆధ్వర్యంలో

అన్నదాన కార్యక్రమం

మిరుదొడ్డి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలోని స్థానిక కొత్త బస్టాండ్ వద్ద రాంసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా యూత్ ఆధ్వర్యంలో గణేషున్ని నెలకొల్పి ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు సాంస్కృతిక, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలన్నారు. యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంసేన యూత్ సభ్యులు అరుణ్, సాయి, కర్ణాకర్, సంతోష్, భాను, మధు, శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలి

గ్రామ పంచాయతీ ఉద్యోగుల డిమాండ్

కొండపాక, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ఃగతంలో మంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలని గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్ చేశారు. జిల్లా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గత 34 రోజులు సమ్మె చేసిన పంచాయతీ కార్మికులకు సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు దహనసంస్కారాలకు రూ.10 వేలు, రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులకు తగ్గ డిమాండ్‌లను పరిష్కరించాలని జిల్లా పరిపాలన అధికారి కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాగల లక్ష్మణ్ మాట్లాడుతూ మంత్రి చెప్పిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామప ంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సిబి కనకయ్య, పరశురాములు, నారాయణ, రాజు, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికంతో మానసిక ప్రశాంతత

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః దైవభక్తి, ఆధ్యాత్మిక ఆలోచనలతోనే మానసిక ప్రశాంతత, వికాసం లభిస్తుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో మీది బజార్ వినాయక స్వామి మండపంలో జీడిపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలు, రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, బాధ్యులు పాత్కుల బాలయ్య, పిట్ల వెంకటేశం, పాత్కుల స్వామి, చాట్లపల్లి నవీన్, రేపాక కుమార్, కుమ్మరి కనకయ్య, తడ్గం మహిపాల్‌రెడ్డి, పాత్కుల కనకయ్య, రాములు, లక్ష్మణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్ల పంపిణీ

కొండపాక, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః కొండపాక మండలం సిరిసిన గండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన ఎస్‌టియు కొండపాక మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తాళ్ల లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు తాళ్ల శ్రీనివాస్ సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాటాల్డుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెద్ది విఠల్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యాయులు విజయేందర్‌రెడ్డి, తిరుపతి, శ్రీకాంత్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులకు అండగా

బిఆర్ఎస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండె మధు

గజ్వేల్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అండగా నిలుస్తూ కులవృత్తులను ప్రోత్సహిస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు అన్నారు. సోమవారం రోజున మండల పరిధిలోని సింగాటం గ్రామంలో గౌడ కులస్తుల కమ్యూనిటీ భవనానికి రూ. 20 లక్షలు మంజూరైనస ందర్భంగా గౌడ సోదరులతో కలిసి ఎంపిపి అమరావతి, మండల పార్టీ అధ్యక్షులు బెండె మధులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారికి అండగా ఉంటూ వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నారన్నారు. గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, సీఎం కేసీఆర్ దయతో గ్రామం ఎన్నో ఏండ్లకు అభివృద్ధిలో ముందుకు వెళ్లిందన్నారు. ఏళ్ల తరబడి అన్యాయానికి గురవుతున్న గీతా కార్మికులకు, గౌడ కులస్తులను గుర్తించి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గీతా కార్మికులకు పంఛన్‌లు, రూ. 6 లక్షల బీమా సదుపాయం కల్పించారని గుర్తు చేశారు. ప్రభుత్వం చెట్ల పన్ను పూర్తిగా రద్దు చేసిందని, గట్టు మీద, నదులు, కాలువల పక్కన ఈత, ఖర్జూర చెట్లు పెద్ద ఎత్తున పెంచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు తమ సంక్షేమానికి విశేష కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్ధతు బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను గెలిపించడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటికొండ మధుసూదన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, వార్డు మెంబర్లు బి. యాదగిరి, ఎండి. షాదుల్, జైపాల్‌రెడ్డి, ప్రభాకర్, కరుణాకర్, స్వామిలు పాల్గొన్నారు.

బీరప్ప దేవాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

కొండపాక, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః కుకునూరుపల్లిలో రూ.50 లక్షలతో నిర్మించనున్న బీరప్ప దేవాలయ పునర్నిర్మాణానికి ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గ్రామంలోని బీరప్ప దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కురుమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావును కోరగా రూ. 50 క్షలు మంజూరు చేశారన్నారు. పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రతాపరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల శ్రేయస్సు కోసం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, బిసి జిల్లా అధ్యక్షులు అయిలయ్య, రైతుబంధు సమితి మండల అకన్వీనర్ ర్యాగల దుర్గయ్య, కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ ఐలం యాదవ్, ఎన్‌ఆర్‌ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సద్గుణ, చిన్నకిష్టాపూర్ సర్పంచ్ కనకయ్య, బీరప్ప కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలి

ఆశా వర్కర్ల యూనియన్‌జిల్లా కార్యదర్శి ప్రవీణ

తొగుట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ఆశాలకు కనీస వేతనంగా రూ. 18 వేలు చెల్లించాలని ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశాలు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈస ందర్భంగా ఆమె మాట్లాడుతూ రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ప్రమాదబీమా రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. 32 రకాల రిజిష్టర్‌లు ప్రింట్ చేసి ప్రభుత్వమే అందించాలన్నారు. ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, రాజకల, సునంద, శారద, భాగ్యలక్ష్మి, వినోద, యాదమ్మ, భాగ్య పాల్గొన్నారు.

అలయన్స్ సేవలు మరింత విస్తరిస్తాం

సిద్ధిపేట అర్బన్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః అలయన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమ వనజ అన్నారు. సోమవారంఆమె పుట్టిన రోజు సందర్భంగా శ్రీ నిలయం ఓల్డ్ ఏజ్ హోమ్‌లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బొజ్జ మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమ వనజ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని, అలయన్స్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ ఛైర్మన్ ఆత్మారాములు, వైకుంఠం, అంజయ్య, పూర్వ గవర్నర్లు అంతయ్య, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావుకు వినతి



గజ్వేల్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి హరీష్‌రావుకు హైదరాబాద్‌లో సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం కార్పోరేసన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, గజ్వేల్ మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళిలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో ఎంతో మంది నిరుపేదలున్నారని, వారికి ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, మంత్రి హరీష్‌రావుకు వైశ్య ఫెడరేషన్ బృందం ఆధ్వర్యంలో కోరడం జరిగిందన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందంచిన మంత్రి హరీష్‌రావు సీఎం కేసీఆర్‌తో చర్చించి త్వరలో ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం కేసీఆర్ వైశ్యులకు అండగా ఉంటూ ఉప్పల్ భగాయత్‌లో ఐదు ఎకరాల భూమి, గజ్వేల్‌లో మూడు ఎకరాల భూమి, వివిధ జిల్లాల్లో ఆర్యవైశ్య భవన్ నిర్మాణాలకు స్థలం కేటాయిస్తూ వారి పక్షాన నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాదికారి కొడిప్యాక నారాయణ, కటకం శ్రీనివాస్, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ, ఐత నాగరాజు, గోలి సంతోష్,, సిద్ధి బిక్షపతి, ఎన్‌సి. సంతోష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి టీచర్ల కనీస వేతనం రూ. 26 వేలు అందించాలి

అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ

గజ్వేల్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః అంగన్‌వాడి టీచర్లు ఆయాలకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ సౌకర్యం కల్పించాలని తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీఓ , గడా అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ వేతనం ఇస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ తప్పుడు ప్రచారం చేస్తు అంగన్వాడి టీచర్లను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలు పర్మినెంట్ చేసి రూ.30 వేలకు పైగా జీతాలు అందిస్తున్నాయన్నారు. సీనియర్ టీచర్లు బిపిలు, షుగర్ వచ్చి ఆరోగ్య సమస్యలు, కంటి సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. గత ఆరేళ్ల పైబడి అంగన్‌వాడి టీచర్లకు టిఏలు, డిఏలు సెంటర్ల అద్దెలు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు ఏరియల్‌తో సహా అమలు చేయడం లేదన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని, లేనపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గజ్వేల్ నాయకులు విజయ, శోభ, స్వప్న, అంజలి సమంత, రామలీల, మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదవి ఉన్నతంగా రాణించాలి

సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః విద్యార్థులు చిన్నతనం నుండే ఏకాగ్రతతో పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు చేయాలని సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి కోరారు. సిద్దిపేట పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ దాసరి భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సిద్దిపేటలో విద్యారంగానికి పెద్దపీట వేశారన్నారు. ఎటు చూసినా విద్యాలయాలతో విద్యాక్షేత్రంగా విరాజిల్లుతుందన్నారు. ఉన్నత చదువులకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉండి చదువుకునే అవకాశం కల్పించారన్నారు. విద్యార్థులకు కేసీఆర్ దసరా కానుకగా అల్పాహార పథకాన్ని కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ఓటరు తుది జాబితా సరిగా ఉండాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

సిద్దిపేట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ ప్రతినిధిః తుది ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, ఆర్డీఓలతో ఓటరు నమోదు, జాబితా నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి పరిష్కరించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కలిగి ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సిబ్బంది, ఫ్లైయింగ్ స్క్వాడ్, ఖర్చు, పద్దుల నిర్వహణ కమిటీలు తదితర అంశాలపై సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డీఓలు బన్సీలాల్, బెన్ షాలం, రమేష్‌బాబు, ఎన్నికల సూపరిండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Election Commission of India
Chief Electoral Officer
Telangana
GHMC
Chief Electoral Officer

మాదిగలను చిన్నచూపు చూసే పార్టీలకు తగిన గుణపాఠం చెప్తాం

మాదిగల రాజకీయ చైతన్య వేదిక

కో కన్వీనర్ దండోరా శివరాజ్

దౌల్తాబాద్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫలం కావడం సిగ్గుచేటని దుబ్బాక మాదిగల రాజకీయ చైతన్య వేదిక కో కన్వీనర్ దండోరా శివరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 29 సంవత్సరాల నుండి మాదిగ, మాదిగ ఉప కులాల ఎస్సీలలో ఉన్నటువంటి 59 కులాలను ఏబిసిడి వర్గీకరణ చేయడం మూలంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన హక్కు జనాభా నిష్పత్తి ప్రకారం మా జనాభా ఎంతో మాకు అంత వాటా అన్ని రంగాల్లో కల్పించాలన్నారు. దండోరా ఉద్యమం నిరంతరంగా ఎన్నో ఉద్యమాలు చేస్తూ దేశవ్యాప్తంగా దండోరా ఉద్యమానికి మద్ధతు కూడగట్టుకున్న సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. మాదిగలకు అన్ని రంగాల్లో అన్యాయమే చేస్తున్నారని భావిస్తున్నామని, గత పదేళ్ల నుండి బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాదిగలకు న్యాయం చేస్తామని వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని న్యాయం చేస్తామని మోసపూరితమైన మాటలు చెప్పి మాదిగలను మాదిగ ఉప కులాలను రాజకీయ పార్టీల బ్యానర్ కట్టడానికి, కరపత్రాలు పంచడానికి, ర్యాలీలు, ధర్నాలు తీయడానికి మాత్రమే వినియోగించుకునేలా చూస్తున్నారన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని మాదిగల రాజకీయ చైతన్య వేదిక అన్ని పార్టీలకు ఎనిమిది మండలాల్లోని బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు 15 వేల ఓట్లు కలిగిన మాలలకు ప్రాధాన్యత ఇవ్వడమేంది, 25 వేల కంటే ఎక్కువ ఉన్న ఓట్లు మాదిగలవి మా జనాభా మీద ఇతర అగ్రవర్ణ కులస్తుల ఆధిపత్యం తప్ప మాదిగ ఉప కులాల నాయకత్వాన్ని ఎదగనిచ్చే పరిస్థితి లేదన్నారు. ఇందుకు కార్యాచరణ కోసం దుబ్బాక నియోజకవర్గం భూంపల్లి ఎక్స్‌రోడ్ మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్‌లో జరిగే సమావేశానికి మాదిగ ఉపకులాల విద్యార్థులు, యువత మహిళలు పెద్ద ఎత్తున హాజరై అన్ని రాజకీయ పార్టీల నాయకత్వం, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు అన్ని పార్టీల్లోని వివిధ బాధ్యతల్లో ఉన్న వారు సెప్టెంబర్ 30 హలో మాదిగ, ఛలో భూంపల్లి మాదిగల భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్లుబాలిగారి కృష్ణ, జంగపల్లి సాయిలు, దుర్గని నర్సింలు, ఇమ్మానియల్, గుండారం ఎల్లం, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్‌ల సేవలు ఎనలేనివి

ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం

SWACHHA BADI స్వచ్ఛ బడి
SOLID WASTE MANAGEMENT LEARNING CENTRE
YOUR VOTE... FUTURE OF ALL PHARMACISTS
TELAGNANA STATE PHARMACY COUNCIL ELECTIONS-2023
CAST YOUR PRECIOUS VOTE : SEND BY REGISTERED POST

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః వైద్య రంగంలో ఫార్మసిస్ట్‌ల సేవలు కీలకమైనవని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా. చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛబడిలో కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఎంహెచ్‌ఓ రజినీ, సూపరిండెంట్ డా. చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ ఫార్మసిస్ట్‌లు రోగులకు కావాల్సిన మందులను నిర్ధారించి అందిస్తారన్నారు. క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి మెడిసిన్స్ వాడే పద్ధతిని సురక్షితమైన వాడకాన్ని ప్రోత్సహిస్తారన్నారు. అనంతరం వెల్‌నెస్ ఫార్మసిస్ట్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విజయరాణి, కిషోర్, మెడికల్ హెల్త్ డిస్ట్రిక్ అధ్యక్షులు చక్రధర్, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు ఆకుల సంజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నార

ఉత్తమ టూరిజంగా చంద్లాపూర్ గ్రామం

సిద్దిపేట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ పర్యాటక శాఖ టూరిజం ఇచ్చే అవార్డుల్లో భాగంగా రెండు గ్రామాలు ఎంపిక కాగా, ఒకటి పెంబర్తి, రెండో గ్రామం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామం ఎంపికైనట్లు నోడల్ ఆఫీసర్ డా. కామాక్షి మహేశ్వరి తెలిపారు. ఇప్పటికే సిద్దిపేట అన్ని రంగాలలో ఆదర్శంగా నిలుస్తూ ఎన్నో జాతీయ అవార్డులను దక్కించుకుంది. ఈ అవార్డుకు ఎంపిక కావడంతో మరింత ఉత్తేజాన్నిచ్చింది. రంగనాయక సాగర్ రిజర్వాయర్‌ను గొప్ప పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతున్నందుకు ఈ అవార్డు దక్కింది. ఈ ప్రాంతం మరో అద్భుతమైన ఒక డెస్టినేషన్ సెంటర్‌గా త్వరలోనే మారనుంది. అవార్డుకు ఎంపిక కావడం పట్ల మంత్రి హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాంతంగా చంద్లాపూర్ గ్రామం ఎంపిక కావడం సంతోషంగా ఉందని, గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి హరీష్‌రావు కృషి, పట్టుదలకు, అందించిన తోడ్పాటుకు ఈ గుర్తింపు అని జెడ్పి ఛైర్మన్ రోజాధాకృష్ణశర్మ అన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎంపిటిసి ఆది వనిత వేణుగోపాల్

దౌల్తాబాద్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః గర్భిణీలు, బాలింతల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఎంపిటిసి ఆది వనిత వేణుగోపాల్ సూచించారు. మండల పరిధిలోని దౌల్తాబాద్‌లోని అంగన్‌వాడి కేంద్రం – 2లో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సోమవారం గర్భిణీలు, బాలిలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అంగన్‌వాడి కేంద్రాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీర్లు రమ, ప్రతిభ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండా ఉంటా

త్వరలోనే ప్రెస్‌క్లబ్ భవనం మంజూరు చేస్తా

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరీ

ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవంలో

ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

కోహెడ, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః నిత్యం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా సేవలో తలమునకలై ఉండే జర్నలిస్టు మిత్రులకు తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ స్పష్టం చేశారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌ను సోమవారం ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ప్రారంభించారు. ముందుగా ప్రెస్‌క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం వివిధ గ్రామాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రజల మన్ననలు పొందడంతో పాటు ప్రభుత్వ పథకాలనుప్రజలకు సక్రమంగా చేరవేయడంలో తమ కృషి ఎంతగానో ఉందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా వార్తలు రాసుకోవడానికి ఒక సరైన ప్రదేశం ఉండాలనే సదుద్దేశంతో ప్రెస్‌క్లబ్‌ను కోహెడ మండలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రెస్‌క్లబ్ కార్యాలయం జర్నలిస్టులకు, ప్రజలకు ప్రెస్‌క్లబ్‌కు వచ్చే వారికి ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. వీలైనంత త్వరలోనే జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక ప్రెస్‌క్లబ్ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు మంజూరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్, జెడ్పిటిసి నాగరాజు, శ్యామల మధుసూదన్ రావు, ప్యాక్స్ ఛైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మహేందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు తలారి అశోక్, గౌరవ అధ్యక్షులు వకుళా భరణం భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులు మండల రమేష్, వేల్పుల సంపత్‌కుమార్, సంతోష్, పొన్నాల సంజీవ్, కోశాధికారి వడ్డేపల్లి ప్రవీణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

-జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పాలంకరణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జయంతి వేడుకలు జరుగుతాయన్నారు. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

టిఎన్‌జిఓఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసీ దినోత్సవం

TNGOS
ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ప్రపంచ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛబడిలో జిల్లాలోని ఫార్మసిస్ట్‌లందరికీ టిఎన్‌జిఓస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించి ప్రతిభ, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ డిఎంహెచ్‌ఓ డా. రజిని, జనరల్ ఆసుపత్రి సూపరింటెంట్ డా. కిషోర్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ఫార్మాసిస్టుల పాత్రచాలా కీలకమైనదని కొనియాడారు. ఫార్మసిస్ట్‌ల పాత్ర వైద్య రంగంలో చాలా కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసిస్ట్ ప్రభాకర్, సుతారి శ్రీధర్ బాబు, వెంకటేశ్వర్‌రావు, డా. చంద్రశేఖర్, డా. నాగరాజు, అశ్వత్ అహ్మద్, కృష్ణమూర్తి, నాగజ్యోతి, కాల్వ చక్రధర్‌తోపాటు పాల్గొన్నారు.

పండిత్ దీన్‌దయాల్ ఆశయాలను అమలు చేయాలి

-గణనాథుని ఆశీస్సులతో అంతా బాగుండాలి

-ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ప్రతి పేదవాడికి, అట్టడుగు వర్గానికి చెందిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ముఖ్య ఉద్దేశమని, ఆయన ఉద్దేశ్యం, ఆశయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సోమవారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భం గా స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన భారతీ య జనసంఘ్ తరుపున ప్రజల కోసం పాటుపడిన విధానాలను గుర్తు చేసుకుంటూనే బీజేపి ఆధ్వర్యంలో ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన విధివిధానాలను పార్టీ శ్రేణులకు వివరించారు. బీజేపి లక్ష్యం ఒక్కటేనని కేంద్రంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలోని అట్టుడుగు వర్గానికి చెందిన ప్రతి ఒక్కరికి అందించడమే అన్నారు. ఆదిశగా అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం దుబ్బాక పట్టణ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఆయా గణేష్ మండపాల వద్ద ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని యువత శాంతియుత వాతావరణంలో జరుపుకొని సంతోషంగా గడపాలన్నారు.

జాతీయ అవార్డుకు ఎంపికైన

'గోవిందు రవి'

కోహెడ, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే జాతీయ అవార్డుకు హుస్నాబాద్ పట్టణంలోని 10వ వార్డుకు చెందిన కౌన్సిలర్ గోవిందుగారి రవి ఎంపికైనట్లు అకాడమీ జాతీయఅ ధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో అవార్డు ఎంపిక పత్రాన్ని రాధాకృష్ణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందు రవి హుస్నాబాద్‌లోని ఒకే ఏరియాలో గత 15 సంవత్సరాలుగా వార్డు మెంబర్‌గా, కౌన్సిలర్‌గా ప్రజలకు విశేష సేవలందించడం అభినందనీయమన్నారు. కాలనీలోని యువకులకు, మహిళలకు, చైతన్యం కలిగించే విధంగా కబడ్డీ, క్రికెట్, ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వార్డులోని ప్రజలకు తాగునీరు, విద్యుత్, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాడని, శరన్నవరాత్రుల కోసం దేవుని మండపాలు నిర్మించారన్నారు. కరోనా విపత్కరసమయంలో ప్రజలకు ఆయన ఎన్నో రకాల సేవలు అందించారన్నారు. ఇంతటి సేవాపరుడిని అభినందించడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగే అఖిల భారత బహుజన రచయిత 4వ సదస్సులో ఈ అవరాడ్డు బహుకరిస్తామని తెలిపారు. కాగా తనను ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణకు, రాష్ట్ర కమిటీ సభ్యులకు ముక్కెర సంపత్‌కుమార్‌లకు రవి కృతజ్ఞతలు తెలిపారు.

ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె ప్రారంభం

ఆశలకు హెల్త్‌కార్డులు, కనీస వేతనం కల్పించాలి

యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. భాస్కర్

దుబ్బాక సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః దుబ్బాక మండలంలోని ఎంఆర్‌ఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆషా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. భాస్కర్ మాట్లాడుతూ నిరవధిక సమ్మె ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం అయ్యే వరకు కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాల కాలంగా 28 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక శిక్షణలు కూడా పూర్తి చేసుకున్నారని, రిజిష్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ చేయడం నేర్చుకోవడం జరిగిందన్నరు. గ్రామాల్లోని ప్రజలకు బిపి, షుగర్, థైరాయిడ్ తదితర వ్యాధులను గుర్తిస్తూ ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తూ వారి సేవలో నిమగ్నమవుతున్నారన్నారు. అలాంటి ఆశాలకు ప్రభుత్వం కేవలం రూ. 9750 పారితోషికం చెల్లించడం చాలా బాధాకరమన్నారు. వెంటనే వారికి రూ. 18 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు కల్పించి హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు పిఆర్‌సి ఏరియర్స్‌ను వెంటనే చెల్లించి 32 రిజిష్టర్‌లను ప్రభుత్వమే అందించాలన్నారు. ఈ సమ్మెలో సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి శ్యామల, భాగ్యలక్ష్మి, వసుంధర, శారద, సంతోష, శోభతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మీ ఆశీర్వాదం .. మద్ధతు ఉండాలి

నేనేం చేసినా అది మీ కోసమే... మీ అందరికీ తెలుసు

టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః ఒక ప్రజాప్రతినిధిగా తనను నమ్ముకున్న ప్రజల కోసం తానేం చేసినా అది వారి కోసమేనని గుర్తించాలని, మీ ఆశీర్వాదం, మద్ధతు నాకుండాలని చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని 35వ వార్డు ప్రశాంత్‌నగర్‌లో కాలనీలో రూ.45 లక్షలతో కమ్యూనిటీ భవనానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, చింతా ప్రభాకర్‌లకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి జరగని అభివృద్ధి నేడు జరుపుకుంటున్నామని, సంగారెడ్డి అభివృద్ధికి నిధులు తీసుకువస్తున్న చింతా ప్రభాకర్‌కు మనం మద్ధతు ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని సంగారెడ్డిని మరింత అభివృద్ధికి చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రూ. 50 కోట్ల ప్రత్యేక నిదులతో సంగారెడ్డి పట్టణం అభివృద్ధి చేసుకున్నామన్నారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శనంగా నిలుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించారని, మీ మద్ధతు ఉండాలని, నేనేం చేసినా అది మీకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి, రవి, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ వీణ, శ్రీనివాస్, జలంధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలకు ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం: సిపి శ్వేత

సిద్దిపేట, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ ప్రతినిధిః మహిళలు పురుషులకు సమానంగా దేనిలో తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణించాలని సిపి శ్వేత అన్నారు. సోమవారం సిద్దిపేట పోలీస్ శాఖ, యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్థిక సహకారంతో ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 రోజుల పాటు నిపుణులచే ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మొదటిసారి డ్రైవింగ్‌పై మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో భోజనం, వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఆసక్తి గల మహిళలకు యువతులకు క్యాబ్ కొనుక్కోవడానికి, డ్రైవింగ్ స్కూల్ పెట్టుకోవడానికి యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఆర్టీఓతో మాట్లాడి లైసెన్స్ అందించడం జరుగుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షనలో 35 మంది మహిళలను ఎంపిక చేయడం జరిగిందని, క్రమం తప్పకుండా వచ్చి క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. స్వయం శిక్షణతో ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజియనల్ హెడ్ రాఘవ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ సత్యజిత్, డైరెక్టర్ రాజలింగం, సిబ్బంది నజీం, నాగరాజు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి అమ్మవార్లకు భక్తుని కానుకలు

బంగారు పుస్తెమట్టెలు, నూతన వస్త్రాలు సమర్పణ

కొమురవెల్లి, సెప్టెంబర్, 25 , మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారికి, అమ్మవార్లకు పుస్తెమట్టెలు, నూతన వస్త్రాలు సమర్పించారు హైదరాబాద్ బంజారాహిల్స్‌కు చెందిన భక్తుడు గుణపాటి విష్ణురెడ్డి మౌలిక దంపతులు. సుమారు 56 గ్రాముల బంగారం, వెండి మెట్టెలు నూతన వస్త్రాలను అందించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ ఏఈఓ వైరాగ్యం అంజయ్యలకు అందజేసినట్లు భక్తుడు తెలిపారు. అనంతరం స్వామి వారికి అమ్మవార్లకు బహుకరించిన భక్తుడు మాట్లాడుతూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారికి అమ్మవార్లకు బంగారు పుస్తెమట్టెలు, నూతన వస్త్రాలు సమర్పించడంలో ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామివారి దివ్యాశీస్సులతో తమ కుటుంబమంతా చల్లగా ఉండాలని స్వామి వారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ జెడ్పి ఛైర్మన్ కాశిరెడ్డి నారాయణరెడ్డి, ఆలయ ఏఈఓ వైరాగ్యం అంజయ్య, మంజయ్య, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.